
ALINENI LAKSHMAIAH
MEN'S ENGINEERING COLLEGE
(AUTONOMOUS)
ASHA MUKT
SAPTAH




Pulladigunta(V), Vattichérukuru(M), Guntur(Dt), A.P.
NASHA MUKT
SAPTAH
स्वस्थ युवा सपने साकार,
नशा मुक्त भारत का निर्माण।
26th June, 2026



**International Day Against Drug Abuse and Illicit Trafficking – June 26, 2026**

On the occasion of the **International Day Against Drug Abuse and Illicit Trafficking**, observed on **June 26, 2026**, an awareness rally was organized to educate the public about the harmful effects of drug abuse.

The program was graced by **Mr. M. Ravi Kumar Reddy**, Assistant Commissioner, Prohibition and Excise Department, Guntur, as the Chief Guest. He addressed the gathering and created awareness about the serious health and social consequences of drug abuse. The event was also attended by **Mr. G. Suryanarayana**, Assistant Prohibition and Excise Superintendent, and **Mr. N. Koteswara Rao**, Enforcement Inspector, who actively participated in the awareness campaign.

The awareness rally witnessed enthusiastic participation from the **NSS volunteers**, faculty members, and staff of **Malineni Lakshmaiah Women's Engineering College**. The rally was conducted at the **Etukuru National Highway Flyover**, spreading the message of a drug-free and healthy society among the public.



# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**డ్రగ్స్ వినియోగంతో కుటుంబాలు ఛిన్నాభిన్నం**

**మాదక ద్రవ్యాల రవాణాపై అవగాహన ర్యాలీ**

వట్టిచెరుకూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మలినేని విద్యా సంస్థలు, ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ ఎం రవి కుమార్‌రెడ్డి హాజరై తొలుత మలినేని విద్యా సంస్థల వద్ద విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలతో జీవితాలు, కుటుంబాలు, సమాజం ఛిన్నాభిన్నం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీ సూర్యనారాయణ, ఎన్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు పాల్గొనగా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవకులు, అధ్యాపకులు, సిబ్బందితో కళాశాల నుంచి ఏటుకూరు మీదుగా జాతీయ రహదారి వరకు విద్యార్థులు, అధికారులు, ప్లే కార్డులు చేతబూని ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి వద్ద విద్యార్థులు, అధికారులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

తాడికొండలో మానవహారంగా ఏర్పడిన చలపతి ఫార్మసీ విద్యార్థులు

# మాదకద్రవ్యాల అక్రమ రవాణాలపై
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సహాయ కమిషనర్ రవికుమార్ రెడ్డి**

**వట్టి చెరుకూరు, జూన్ 26 (ఆంధ్రప్రభ):**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గుంటూరులో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సమాజాన్ని మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.ఏటు కూరు జాతీయ రహదారి ఫ్లైఓవర్ వద్ద నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సహాయ కమిషనర్ (నిషేధ అండ్ ఎక్సైజ్ శాఖా) ఎం. రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు వాటి అక్రమ రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

కార్యక్రమంలో సహాయ నిషేధ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. సూర్యనారాయణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎన్. కోటేశ్వరరావు పాల్గొని మాదకద్రవ్యాల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు.ఈ అవగాహన ర్యాలీలో మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవకులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని సందేశం అందించారు.ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమనే అంశాన్ని అధికారులు మరోసారి స్పష్టం చేశారు.

# మాదకద్రవ్యాలతో జీవితానికి ముప్పు

**తాడికొండ:** మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితంతోపాటు సమాజానికి ఎంతో ముప్పని చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ నాదెండ్ల రామారావు పేర్కొన్నారు. ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్ సహకారంతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జోజి మాట్లాడారు.



తాడికొండ: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

**పెదనందిపాడు:** ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.




వట్టిచెరుకూరు: ప్రదర్శనలో విద్యార్థులు, పోలీసులు

**వట్టిచెరుకూరు:** పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు జాతీయ రహదారిపై మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ సూర్యనారాయణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, కళాశాల చైర్మన్ పెరుమాళ్లు, ప్రిన్సిపల్ అప్పారావు పాల్గొన్నారు.